ఓటర్లలో చైతన్యం కోసం చైతన్య యాత్ర: కలెక్టర్

చైతన్య యాత్రను ప్రారంభిస్తున్న కలెక్టర్

ఖమ్మం, ఏప్రిల్ 23: ప్రజా స్వామ్య పతిష్ఠతకు ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఓటువేసేలా, ఓటర్లలో చైతన్యం కోసం జిల్లా వ్యాప్త యాత్ర చేపట్టడం అభినందనీయమని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద ఓటరు చైతన్యం కోసం కల్లూరు మండలం చెన్నూరు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు డీ సుధాకర్‌రావు చేపట్టిన చైతన్య యాత్రను కలెక్టర్ ప్రారంభించారు. ఓటు ప్రాముఖ్యత, ఓటరుగా బాధ్యత, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల అంశాలుగా రూపొందించిన పాటలతో ఓటర్లలో అవగాహన చైతన్యం కలగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ముఖ్య ప్రణాళికాధికారి ఏ శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పన అధికారి కే శ్రీరామ్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎంఏ గౌస్, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేసవి సెలవులు

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఖమ్మం ఎడ్యుకేన్, ఏప్రిల్ 23: విద్యాసంవత్సరం ముగిసింది... సంవత్సరం పాటు పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులు పై తరగతిలోకి వెళ్ళనున్నారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకి పెరుగుతుండడంతో పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత నెల 15వ తేదీ నుంచి ఒంటి పూట బడులు నిర్వహించింది. వార్షిక పరీక్షలు ముగియడంతో వేసవి సెలవులు ప్రకటించింది. బుధవారం నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులను ప్రాథమిక విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులను ప్రకటించింది. తిరిగి జూన్12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి.

తరగతులు నిర్వహిస్తే చర్యలు..

సెలవుల్లో నిబంధనలు కాలరాస్తూ తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే చాలా పాఠశాలల్లో వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించిన పుస్తకాలు, డ్రస్‌లను విద్యార్థులకు అంటగడుతున్నారు. మరో నాలుగైదు రోజులు పాఠశాలలు నిర్వహించి వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి ఫీజులు వసూల్ చేయాలని ప్రణాళికలు వేస్తున్నారు. 40డిగ్రీలు పైబడి ఎండలు మండుతుండడంతో భయపడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు తీవ్రమవుతాయని హెచ్చరికలు జారీ చేస్తుండడంతో వాటిని కూడా పరిగణలోనికి తీసుకోవాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులకు పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీఈవో సోమశేఖరశర్మ హెచ్చరించారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

కూసుమంచి, ఏప్రిల్ 23: ఎన్నికల కోడ్‌ను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కూసుమంచి ఎస్సై కిరణ్‌కుమార్ అన్నారు. కూసుమంచి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనుమతులు తీసుకొని ఎన్నికల ప్రచారాలు, ర్యాలీలు, మైకులు, ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 525 మందిని బైండోవర్, 25 బెల్టు షాపులపై కేసులు నమోదు చేశామన్నారు. 24 గంటలకు నాయకన్‌గూడం టోల్‌ప్లాజా వద్ద చెక్ పోస్టుద్వారా వాహనాల తనిఖీ పర్యవేక్షణ జరుగుతుందన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు ఈతకు వెళ్లకుండా చూడాలని కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KALLUR** Branch Rep. by its Branch Manager it is stated that one Smt. **Vakadani Vani** W/o. Venkata Gopi, Aged : 26Years, **Occ:** Housewife, **R/o.** H.No. 2-101,Punyapuram Village, Wyra Mandal,Khammam District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

ACC Roofed house with a plinth area of 108.0 Sq.Feet bearing H.No.2-101, along with its house site to an extent of 284 Sq.yards along with Grampanchayath water Tap situated at Punyapuram Village, Wyra mandal, Khammam District, bounded by : **EAST :** GP, CC Road, **WEST:** Place of others, **NORTH:** Place of Others, **SOUTH :** House of Galeebu Muthamma.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :17.04.2024

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

సత్తుపల్లి టౌన్: నామా నాగేశ్వరరావు, తిరుమలాయపాలెం: మాట్లాడుతున్న కందాళ ఉపేందర్‌రెడ్డి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 23: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం సత్తుపల్లిలోని శ్రీలక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో సత్తుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా, యువత విభాగ ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో జరిగిన వైఫల్యాలపై ప్రశ్నించాలని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపునకు కృషి చేయాలని కోరారు.

కేసీఆర్ ప్రభుత్వంలోనే అభివృద్ధి: మాజీ ఎమ్మెల్యే సండ్ర

దేశంలో ఎక్కడా జరుగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలందరూ సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, నాయకులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, దొడ్డా శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, యాగంటి శ్రీనివాసరావు, మట్టా ప్రసాద్, షేక్ రఫీ, అంకమరాజు, అలవాల వెంకట్రావు, పాలెపు రామారావులతో పాటు ఆయా మండలాల యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

హక్కుల సాధన బీఆర్ఎస్‌తోనే సాధ్యం: నామా

కూసుమంచి, (నేలకొండపల్లి), ఏప్రిల్ 23: బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర హక్కుల సాధన సాధ్యమవుతుందని ఎంపీ, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. నేలకొండపల్లిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో నామా మాట్లాడారు. ఖమ్మం ఎంపీగా తాన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర హక్కులపై నిత్యం పోరాడానన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే శక్తి వంచన లేకుండా హక్కుల కోసం పోరాడతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నాలుగు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ చేసిన పథకాలు తెలియజేయాలని అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నాయకులు బెల్లం వేణు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేయాలి: మాజీ ఎమ్మెల్యే కందాళ

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరావు గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి జనంలోకి కందాళ రావడంతో కార్యకర్తలు నూతనోత్సాహంతో ఉన్నారు. నామా నాగేశ్వరరావు తరుపున ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం ప్రారంభించారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక విస్తృతస్థాయి సమావేశాల్లో ఆయన పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.

అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కృషి చేయాలి

పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 23: రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు తావు లేకుండా ఎన్నికలు పారదర్శకంగా పూర్తయ్యేందుకు సమిష్టిగా కృషిచేయాలని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, జిల్లాల సీపీ, ఎస్పీలు అన్నారు. తెలుగు రాష్ట్రాల సరిహద్దు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏలూరు జిల్లా కలెక్టర్లు వీపీ గౌతమ్, ప్రియాంక ఆల, ప్రసన్న వెంకటేశ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏలూరు జిల్లా ఎస్పీలు రోహిత్‌రాజ్, మేరి ప్రశాంతి, ఐటీడీఏ పీవో సూర్యతేజా పాల్గొన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో పోలీసులు, అటవీ శాఖ, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖలతో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో 24x7 నిరంతరం తనిఖీలు చేపట్టాలని నిర్ణయించారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలతో సరిహద్దులో ఉన్న సమస్యాత్మకమైన గ్రామలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో 24 గంటలూ పటిష్ఠ గస్తీ ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించి, పార్లమెంట్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మం, ఏప్రిల్ 23: ఖమ్మం ఆర్టీసీ డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం డిపో మేనేజర్ శ్రీనివాసరావు సూచన మేరకు కార్యాలయ సూపర్‌రింటెండెంట్ జయరాజుకు వినతి పత్రం అందచేశారు. డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు మాట్లాడుతూ డ్రైవర్ చార్ట్ కౌన్సిలింగ్ నిర్వహించాలని, బుకింగ్ చార్ట్‌లో స్పేర్‌లో ఉన్న కండక్టర్లు, డ్రైవర్లకు సీనియార్టీ ప్రకారం డ్యూటీలు బుకింగ్ చేయాలని డిమాండ్ చేశారు. క్యాష్ సెక్షన్‌లో ఏడీసీలకు సాఫ్ట్‌వేర్ మారినప్పుడు కంప్యూటర్‌లో శిక్షణ ఇవ్వాలన్నారు. మహిళా కార్మికులకు రాత్రి 8 గంటల లోపు దిగే డ్యూటీలను బుకింగ్ చేయాలని, డ్రైవర్, కండక్టర్లకు ప్రతి నెల మూడు రోజులు సెలవును విధిగా ఇవ్వాలన్నారు. 2013 పే స్కేల్స్ ఏరియర్స్ 50శాతం బాండ్ డబ్బులను కండక్టర్లు, మెకానిక్, ఆఫీస్, సెక్యూరిటీ సిబ్బందికి చెల్లించాలన్నారు. ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి జుజ్జూరి కిరణ్ కుమార్, డిపో కోశాధికారి దామాల లాజర్, డిపో నాయకులు కే పిచ్చయ్య, ఆర్ దుర్గారావు, ఎండీ సలీం పాల్గొన్నారు.

రెజోనెన్స్ శ్రీనగర్‌లో గ్రాడ్యుయేషన్ డే

చిన్నారులతో ఏసీపీ శ్రీనివాసులు, పాఠశాల యాజమాన్యం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 23: నగరంలోని రెజోనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ట్రాఫిక్ ఏసీపీ బీ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. యూనివర్సిటీ స్థాయిలో డిగ్రీ పూర్తి చేసుకునే విద్యార్థులకు డిగ్రీ పట్టా ఇస్తున్నట్లు చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో..

విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్

మధిర, ఏప్రిల్ 23: శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో మంగళవారం కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ బీ అంజన్‌బాబు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ చందు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పరిస్థితులపై సీఎండీ ఆరా

ట్రాన్స్‌కో సీఎండీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న డీఈ రాములు, సిబ్బంది

సత్తుపల్లి, ఏప్రిల్ 23: సత్తుపల్లి డివిజన్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితిపై టీఎస్ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. మంగళవారం ఆయన సత్తుపల్లి డివిజన్ కార్యాలయాన్ని సందర్శించి డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరాపై అధికారులతో సమీక్షించారు. డివిజన్ పరిధిలో ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రతిపాదనలను పంపించాలని అధికారులను ఆదేశించారు. కిష్టాపురం సబ్‌స్టేషన్ నుంచి కందుకూరు సబ్‌స్టేషన్ మధ్య లింక్ లైన్ ప్రతిపాదనలను పంపించాలన్నారు. కల్లూరు, తల్లాడ మండలాల్లో కొత్త సబ్‌స్టేషన్ల ప్రతిపాదనలను అందించాలని సూచించారు. తొలుత కార్యాలయానికి వచ్చిన సీఎండీకి డీఈ రాములు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏడీలు, ఏఈలు, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

26నుంచి మోడల్ నీట్, ఎంసెట్

వైరాటౌన్, ఏప్రిల్ 23: ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న ఖమ్మంలోని వివిధ కళాశాల కేంద్రాల్లో మోడల్ నీట్ పరీక్ష నిర్వహిస్తుంది. 27, 28, 29 తేదీల్లో మోడల్ ఎంసెట్ జరుగుతుంది. ఎంసెట్ నీట్ విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పుప్పాల నాగరాజు, కోట ప్రేమ్‌కుమార్ తెలిపారు. మంగళవారం వీటికి సంబంధించిన కరపత్రాలను, గోడపత్రికలను విడుదల చేశారు.

సీతారామచంద్రస్వామి ఆలయంలో సండ్ర పూజలు

వేంసూరు, ఏప్రిల్ 23: మండలంలోని లింగపాలెం గ్రామంలో సీతారామచంద్రస్వామి లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఆలయంలో నూతన శిఖధ్వజ శిఖర జయవిజయ ముత్యాలమ్మ, పోతురాజు స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రావూరి కుటుంబానికి పరామర్శ

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 23: పట్టణంలోని వేంసూరు రోడ్‌లో రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రావూరి జేమ్స్ అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి రావూరి జేమ్స్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర

పూజలు చేస్తున్న భక్తులు

ఖమ్మం, ఏప్రిల్ 23: నగరంలోని త్రీ టౌన్‌లో గల ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుంచి హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు వీర హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్ర బైక్ ర్యాలీ గాంధీచౌక్ నుంచి ఉమెన్స్ కాలేజ్ రోడ్డు, ట్రంక్ రోడ్, పీఎస్ఆర్ రోడ్, కిన్నెరసాని థియేటర్, వెంకటగిరి బ్రిడ్జి, ముత్యాలమ్మగుడి సెంటర్, ప్రభాత్ టాకీస్, జీవీ మాల్, పాత మున్సిపల్ ఆఫీస్, వైరా రోడ్డు, ఇల్లెందు క్రాస్ రోడ్, ఇందిరానగర్‌లోని పర్ణశాల రామాలయం వరకు సాగింది.

కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రానీయొద్దు

అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

సత్తుపల్లి, ఏప్రిల్ 23: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రానీయొద్దు అని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన సత్తుపల్లి మండలం కిష్టాపురం, సదాశివునిపాలెం, వేంసూరు మండలం కుంచపర్తి, పెనుబల్లి మండలం గణేష్‌పాడు, చింతగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలని, రైతులకు ధాన్యం డబ్బులు ప్రభుత్వం నుంచి వెంటనే వారి ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డీటీలు దర్గయ్య, సత్యనారాయణ, అధికారులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

వైరారూరల్, ఏప్రిల్ 23: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం మండలంలోని కెజి సిరిపురం, స్టేజిపినపాక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సరస్వతి, ఎంఈవో వెంకటేశ్వరరావు, ఎంపీవో జ్యోష్ణ, అధికారులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KALLUR** Branch Rep. by its Branch Manager it is stated that one Smt. **Surisetti Ramalakshmi** W/o. Nageswara Rao, Aged : 53Years, **Occ:** House wife, **R/o.** H.No. 6-20, Rangam Bazar Village, Thallada Mandal, Khammam District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC building with a plinth area of 288 Sq.feet bearing H.No.2-28, along with its house site to an extent of 194.4 Sq.yards of 162.54 Sq.Meters situated at Rangam Banzar Gramapanchayath, Nuthankal Revenue Village, Thallada Mandal,Khammam District, bounded by : **EAST :** Land of Kommuri Dargaiah, **WEST:** Gram Panchayath Road, **NORTH:** Place of Jakkam Divy Krishna, **SOUTH :** House of Koppisetti Nagendra

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :17.04.2024

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

వేంసూరు, ఏప్రిల్ 23: ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం జడ్పీ సీఈవో ఎస్.వినోద్ సందర్శించారు. అనంతరం భీమవరం, మర్లపాడు పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, దివ్యాంగులకు సదుపాయాలు ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, పంచాయతీ కార్యదర్శులు సురేష్‌రెడ్డి, వెంకటకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

భావితరాల కోసం ధరిత్రిని కాపాడుదాం

ముదిగొండ, ఏప్రిల్ 23: భావి తరాల కోసం దరిత్రిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నదని జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్‌వో) సిద్దార్థ విక్రమ్ సింగ్ అన్నారు. ఎర్త్ డే సందర్భంగా మంగళవారం మండలంలోని బాణాపురం హైస్కూల్‌లో ఎయిడ్ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు, ఎయిడ్ సంస్థ డైరెక్టర్ హరి ప్రసాద్, కన్వీనర్ పాపయ్య, హెచ్ఎమ్ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

మట్టితోలకాలకు అనుమతులు ఇవ్వాలి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 23: సత్తుపల్లిలోని వేశ్యకాంతల చెరువులో మట్టి తోలుకోవడానికి రైతుల పొలాల్లోకి అనుమతులు ఇవ్వాలని ఐబీ డీఈని తెలంగాణ రైతుసంఘం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జాజిరి శ్రీనివాస్, కొలిక పోగు సర్వేశ్వరరావు, నరుకుళ్ల రాములు, సత్యం, రావి రాజా పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం

ఎర్రుపాలెం, ఏప్రిల్ 23: ఎర్రుపాలెం డీసీసీబీ బ్రాంచ్‌ను మంగళవారం డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సందర్శించారు. తొలుత పెద్ద గోపవరం సొసైటీలో నిర్మిస్తున్న గోడౌన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎర్రుపాలెం మేనేజర్ మగినం వీరభద్రరావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని సొసైటీల చైర్మన్లు, సీఈవోలతో సమావేశం నిర్వహించారు. అనంతరం సొసైటీల చైర్మన్లు, బ్యాంకు సిబ్బంది దొండపాటి వెంకటేశ్వరరావును సన్మానించారు. కార్యక్రమంలో మేనేజర్ మగినం వీరభద్రరావు, అసిస్టెంట్ మేనేజర్ నాగలక్ష్మి, క్యాషియర్ భానుప్రియ, సూపర్‌వైజర్ మహేష్‌బాబు, సొసైటీ అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, సీఈవోలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 23: ఉపాధి కూలీలకు రోజుకు రూ. 600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నేత బందెల వెంకయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన సంఘం నాయకులతో కలిసి సిబ్బందికి ఉపాధి కూలీల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీ హనుమంతరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతిలో అధిక లాభాలు

కూసుమంచి, ఏప్రిల్ 23: వానాకాలం సీజన్‌లో వరి వెదజల్లే పద్ధతి ద్వారా అధికా లాభాలు పొందవచ్చని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు తెలిపారు. మంగళవారం కూసుమంచిలోని రైతు వేదికలో జరిగిన విడియో కాన్ఫరెన్స్‌లో జయశంకర్ భూపాల్‌పాలపల్లి వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులకు వానాకాలం వరిలో అధిక లాభాలు వచ్చేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ విజయ్‌చంద్ర, ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23: మండలంలోని కొక్కిరేణి స్టేజీ సమీపంలో తిరుమల కోల్డ్‌స్టోరేజ్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. వెదుళ్లచెరువుకు చెందిన అజ్మీర రమేష్ (37) ఖమ్మం నుంచి బైక్‌పై స్వగ్రామానికి వస్తున్నాడు. తిరుమల కోల్డ్‌స్టోరేజ్ వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందు తూ సోమవారం అర్ధరాత్రి మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. సోదరుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ.గిరిదర్‌రెడ్డి తెలిపారు.

అడ్వకేట్ భాస్కర్ మృతికి నివాళి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 23: సత్తుపల్లిలో అడ్వకేట్, నోటరీగా కొనసాగుతున్న భాస్కర్ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందారు. భాస్కర్ మృతిపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తేళ్లూరి ఆదెయ్య(ఆడమ్స్), న్యాయవాదులు రాజేంద్రప్రసాద్, రవి, నర్సింహారావు, వెంకటేశ్వరరావు, ఖాదర్‌వలీ సంతాపం వ్యక్తం చేశారు.